శుభవాస్తు వారి

# వాస్తు ప్రశ్నలు - సమాధానాలు

వివిధ వాస్తు సందేహాలను తీర్చు ఉద్గ్రంథము


రచన :

సురేష్ సిద్ధాంతి

శ్రీశైలం, కర్నూలుజిల్లా

# అంకితం



ధీన జన భాందవృడు, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, అర్ధనిమీలిత నేత్రుడు, ముక్కంటి, ఆనంద స్వరూపుడు, అనాధ రక్షకుడు, పిలిస్తే పలుకు శ్రీ శ్రీశైల మల్లయ్య, మాతాభ్రమరాంబికలకు, వినయపూర్వక భక్తి ప్రపత్తులతో......

- సురేష్ సిద్ధాంతి



## కృతజ్ఞతలు

1. ఈ పుస్తకములో గల గురువు మరియు శిష్యుల థీమ్‌ను అందించి ఒక ఆలోచనను కలిగించి పుస్తకమును ముందుకు నడిపించిన రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్ నందలి సాయి భరద్వాజ్‌కు (ఓం సాయి గ్రానైట్స్)

2. పుస్తక తయారీలో నాకు సహాయ సహకారములు అందించిన మా జ్యోతిష గురువు శ్రీ గురుమూర్తి గారికి,

3. కేరళ రాజధాని త్రివేండ్రం నగరం యందలి రియల్ ఎస్టేట్ వ్యాపారి శ్రీ మహీరామచంద్ర గారికి,

4. నిబద్ధత, ఓర్పు, అంకిత భావం, ఆదర్శ భావములు గల మా డి.టి.పి. ఆపరేటర్స్ చి॥ షేక్షావలికి మరియు చి॥ విద్యారూపికు,

5. ఏ పుస్తకము వ్రాస్తున్నారు, నా సలహా ఏమైనా కావాలా అని అడిగి మరీ సహాయం చేసే నా ఆత్మీయుడు గుంటుపల్లి వేంకట సత్యసాయిరాం, ఆస్ట్రాలజర్, హైదరాబాద్ వారికి,

6. ప్రత్యేకంగా, ముఖ్యంగా నన్ను ప్రోత్సహిస్తున్న మీకు.

## ముందుమాట

అనేక మంది ప్రజలు వాస్తు విషయమై వివిధ రకాలైన ప్రశ్నలను అడుగుతుంటారు. ఏ వాస్తు శాస్త్రవేత్తకు అయిననూ ఎక్కువ ప్రశ్నలకు సమాధానం చెప్పవలెనన్న సమయము సరిపోదు మరియు చెప్పిందే చెప్పాలంటే కాస్త విసుగ్గా వుంటుంది. ప్రశ్నలు అడిగే వారు ఎవరో, ఏమో, ఎక్కడి వారో తెలియదు. కానీ ఫోన్ చేసిన వారందరికీ సమాధానాలు చెప్పాలి. లేకపోతే ప్రశ్నలు అడిగిన వారు నొచ్చుకుంటారు. మహబూబ్ నగర్ జిల్లా జట్రపోల్ అను దేవాలయాల గ్రామంలో శ్రీ పి.భాస్కర్ రెడ్డి అను వారు సిమెంట్ వ్యాపారం మరియు వ్యవసాయము చేయుదురు. వీరు వాస్తు శాస్త్రంపై ప్రశ్నలు మరియు సమాధానములు కలిగిన పుస్తకమును ఎందుకు విడుదల చేయరాదని నన్ను ప్రోత్సహించారు. నేను వ్రాసిన ఏ వాస్తు పుస్తకంలో కూడా డైరెక్ట్‌గా ఎవరి పేరు మరియు ఊరు ప్రస్తావించలేదు. దీనికి కారణం కూడా నేను వ్రాసిన పుస్తకాలలో తెలపడము జరిగినది. కానీ శ్రీ భాస్కర్ రెడ్డి గారు తన పేరును నిరభ్యంతరంగా ప్రచురించండని తెలిపారు.

ఇంకా ఎక్కువుగా వాస్తు పుస్తకములను రచించమని నన్ను ఎందరో కోరడం జరుగుతున్నది. భవిష్యత్తులో కోరిన పుస్తకాలన్నింటిని రచించడానికి శాయాశక్తులా ప్రయత్నం చేస్తాను. ఈ పుస్తకములో వాస్తు శాస్త్రంపై ప్రశ్నలు మరియు సమాధానములను ఇవ్వడము జరిగినది. అనేక రకాలైన ప్రశ్నలు మరియు వాటికి సమాధానములను పొందవచ్చును. ఎన్నో యేళ్ల తర్వాత వాస్తు శాస్త్రంపై నేను రచిస్తున్న పుస్తకాలను ఆదరించి నన్ను వివిధ రకాలుగా ప్రోత్సహిస్తున్న మీ అందరికీ ఏమిస్తే రుణం తీరుతుందో తెలియడం లేదు. ముఖ్యంగా మీ ప్రేమ, అభిమానములకు హృదయం పులకించి పోతున్నది. ధన్యవాదములు.

ఈ పుస్తకమును మీరు తూర్పు దిశగా కూర్చొని చదవడం వల్ల ఈ పుస్తకములో వేసిన నమూనా పటములన్నియూ స్పష్టంగా అర్థము కాగలవు. మరియు తూర్పుకు కూర్చొని చదవడము కూడా వాస్తు శాస్త్ర రీత్యా మంచిది.

– సురేష్ సిద్ధాంతి.
98481 14778

**సందర్శించండి.**

**www.subhavaastu.com**

**ప్రపంచంలోనే**

**పూర్తీగా వాస్తు వివరాలను, ప్లానులను, వివిధ భాషలలో**

**వివరంగా విషయాన్ని**

**అందించే**

**అతిపెద్ద వాస్తు వెబ్‌సైట్**